# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# మంచి సమరయుడు



**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: M. Maillot; Lazarus
**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen; Sarah S.

**కథ** 46 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu







"నీ దేవుడైన ప్రభువును
నీ పూర్ణ హృదయముతో
ప్రేమింపవలెననియు మరియు
నిన్నువలే నీ పొరుగువానిని
ప్రేమింపవలెను"
అని
వ్రాయబడియున్నదని
అతడు యేసుతో చెప్పాడు.
3
తాను నీతిమంతుడైనట్టు
కనబరచుకొనగోరి, "నా
పొరుగువాడెవడని"
యేసును అడిగాడు.
4
అతనికి సమాధానమిచ్చుటకు యెరూషలేము నుండి యెరికోకు
ప్రయాణము చేయుచున్న మనుష్యుని గూర్చిన కథను
చెప్పాడు. అతడు ప్రయాణము
చేయుచు దొంగల
చేతికి చిక్కాడు.
5
వారు అతని సమస్తాన్ని బట్టలను
సహా దోచుకొన్నారు. వారు అతనిని తీవ్రంగా
గాయపరచి కొనప్రాణముతో విడిచిపెట్టిపోయారు.
6
అప్పుడు ఆమార్గములో ఒక యాజకుడు వచ్చాడు.
అతను గాయపడి కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి
సహాయం చేస్తాడేమో.
7
కాని అతడు సహాయము చేయలేదు. రక్తములో
కొట్టుమిట్టాడుతున్న మనుష్యుని చూచి
అతడు ప్రక్కగా పోయాడు.
8


అలాగుననే లేవీయుడొకడు ఆ ప్రక్కగా వచ్చాడు. ఈ లేవీయుని పని యాజకునికి దేవాలయములో సహాయము చేయడం.
9


గాయపడిన మనుష్యుని చూచి సహాయము చెయ్యకుండానే తనదారిన వెళ్ళిపోయాడు.
10


చివరగా ఒక సమరయుడు ఆ మార్గమున వచ్చాడు. ఈ సమరయులను యూదులు ద్వేషించేవారు. వారు యేసు మాటలు వింటున్నప్పటికి, ఆయన వారికి చెబుతున్న కథలో ప్రధానమైన వ్యక్తి సమరయుడే అని తెలుసుకోలేకపోయారు.
11


ఈ సమరయుడు అతను పడియున్నచోటుకి వచ్చి అతనికి సహాయము చేశాడు.
12


అతని దగ్గరకు పోయి మందురాసి గాయములను కట్టి తన గాడిదపై తీసుకువెళ్ళాడు.
13


ఒక పూటకూళ్లవాని యింటికి తీసికొనిపోయి అతనిని పరామర్శించాడు.
14




మంచి సమరయుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 10వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యేహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!